రాక్ ఆన్ బ్రో అంది సెలవు రోజు గడిపేదాం లైఫ్ కింగ్ సైజు

ఒకే గదిలో ఉక్కపోత చాలు గడి దాటాలి కళ్ళు కాళ్ళు కలలు

ఏ దిక్కులో ఏమున్నదో వేటాడి పోగుచేసుకుందాం ఖుషి

మన్నాటలో చంటోడిలా ఆహా అనాలి నేడు మనలో మనిషి

మనసిపుడు మబ్బులో విమానం నేలైనా నింగితో సమానం

మత్తుల్లో ఇదో కొత్త కోణం కొత్త ఎత్తుల్లో ఎగురుతోంది ప్రాణం

ఆనందమో ఆశ్చర్యమో ఏదోటి పొందలేని సమయం వృధా

ఉత్తేజమో ఉల్లాసమో ఇవ్వాల్టి నవ్వు రంగు వేరే కదా

మనమంతా జీన్స్ ప్యాంటు బుష్షులు బ్యాక్ ప్యాక్ లో బరువు లేదు అసలు

వినలేదా మొదటి మనిషి కథలు ఆలా బతికేద్దామో నిండు రేయి పగలు

ఇదీ మనం ఇదే మనం క్షణాల్ని జీవితంగా మార్చే గుణం

ఇదే దానం నీ ఇంధనం రానున్న రేపు వైపు నడిపే బలం

www.telugulyrics.org